# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను

# గెలిపించండి

◆ మంత్రులు కొలుసు,గొట్టిపాటి◆ బాపట్ల, కొల్లూరు, రేపల్లెలో ఎన్నికల ప్రచారం



**బాపట్ల - నవభూమి:** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా ఇంచార్జీ మంత్రి రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్తు శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జిల్లాలోని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, కొల్లూరు ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో ,రేపల్లెలోని స్థానిక వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు పార్థసారథి, రవికుమార్‌లు మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న కృష్ణ - గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతుడు ఎన్ఆర్ఐ విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు, ఉద్యోగులు కార్మికులు, వ్యవసాయదారులు, పారిశ్రామికవేత్తలు, ఎన్నో కష్టాలు పడి నష్టపోయారని ఆ భయంతోనే కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి ప్రజలు వైసీపీపై తమ వ్యతిరేకతను నిరూపించుకున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాశనం చేసిన పోలవరం ప్రాజెక్టును రాజధాని అమరావతిని గాడిలో పెట్టి పనులు ప్రారంభింపచేశామని వీటన్నిటి కోసం 75 సంవత్సరాల వయసులో 25 సంవత్సరాల యువకుడిగా పనిచేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తమకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అనంతరం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో తమ పెట్టుబడుల ద్వారా పరిశ్రమలు నెలకొల్పనున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తక్కువ కాలంలోనే రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను తప్పులను విధ్వంసం నుండి పూర్తిగా గ్రహించడానికి నాలుగు నెలలు పట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజవర్గంలో జనసేన, బిజెపి, టిడిపి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ కోఆర్డినేటర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, 30 ఓటర్లకు ఒకరు చొప్పున నియమితుల్కై గ్రాడ్యుయేట్ ఓటరు ఇంటికి వెళ్లి కూటమి అభ్యర్థికి ఓటు వేసే విధంగా కార్యాచరణ తయారు చేసుకోవాలని సూచించారు. కూటమి బలపరిచిన ఆలపాటి రాజాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఎంత్కైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, రేపల్లె టీడీపీ నాయకులు అనగానికి శివప్రసాద్, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ,ఆప్ కో చైర్మన్ సజ్జా హేమలత ,తెలుగుదేశం పార్టీ నాయకులు చీరాల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దృష్టి లోపాలు రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలి






నవభూమి

జిల్లా అనుబంధం

20 ఫిబ్రవరి,2025 గురువారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in




## గులియన్ బ్యార్రి సిండ్రోమ్ వ్యాధి నివారణ చర్యలపై

# అవగాహన కల్పించాలి



కలెక్టర్ వెంకటమురళి

**బాపట్ల - నవభూమి :** గులియన్ బ్యార్రి సిండ్రోమ్ వ్యాధి నివారణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు తెలిపారు. గులియన్ బ్యార్రి సిండ్రోమ్ వ్యాధి వ్యాప్తిపై మంగవారం అధికారులతో స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాణాంతకమైన గులియన్ బ్యార్రి సింద్రోమ్ వ్యాధికి జిల్లా వాసులు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలుషితమైన తాగునీరు, కలుషితమైన ఆహార పదార్థాలు తీసుకోవడంతోనే వ్యాధి వస్తుందని చెప్పారు. వ్యాధి లక్షణాలు గుర్తించడంపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి సోకినట్లైతే మూడు రోజులపాటు తగ్గకుండా జ్వరం వస్తుందని, తీవ్రమైన నీరసం, డయేరియా, పక్షవాతం, నరాలు సచ్చుపడటం,కాళ్ళ వేళ్ల దగ్గర నుంచి స్పర్శ క్రమేపి కోల్పోవడం వంటివి సంభవిస్తాయన్నారు. లక్షణాలు కనపడిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. బ్యాక్టీరియా సోకిన వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రత్యేక వైద్యం అందిస్తుందని కలెక్టర్ చెప్పారు. గుంటూరు జి జి హెచ్ లో ప్రత్యేక కేంద్రం, ప్రకాశం జిల్లా ఒంగోలు రిమ్స్ లో ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య కార్డు పై మంగళగిరిలోని నిమ్స్, ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సరఫరా చేసే తాగునీటిని మరింతగా శుభ్రపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు. కలుషితమైన తాగునీరు, ఆహార పదార్థాలు తీసుకోరాదని సూచించారు. బాగా కాచి, వడకట్టి, చల్లార్చిన నీటినే తాగాలని గ్రామాల్లో బీటా టామ్ టామ్, మైక్ లు, మీడియా ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెరువులలో తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చెరువుల దగ్గర నుండి త్రాగు నీటిని ప్యూరిఫైయర్ చేసే ప్రదేశం వరకు నీటిని తరలించే కాలువలలో మృత కలేబరాలు, మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ట్యాంకులను పూర్తిగా ఎండబెట్టి వాటిని క్లోరినేషన్ చేసిన తర్వాత నీటిని నింపాలని అధికారులకు ఆయన సూచించారు. చెరువుల దగ్గర పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎస్ ఈ రూరల్ వాటర్ సప్లై అనంతరాజు, బాపట్ల, చీరాల,అద్దంకి, రేపల్లె మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమం టిడిపితోనే సాధ్యం



## జాగురూకతతో ఓటు వేయాలి



**బాపట్ల - నవభూమి** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు అత్యంత జాగురూకతతో ఓటు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జి. వెంకట మురళి చెప్పారు. ఓటర్లు ప్రథమ ప్రాధాన్యతా ఓటును నమోదు చేయనట్లయితే వారి ఓటు చెల్లుబాటు కాదన్నారు. మంగళవారం ఓటింగ్ విధానంపై ఎన్నికల నిఘా వేదిక ప్రచురించిన కరపత్రాలను ఆయన కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఓటును అంకెలలో కాకుండా, అక్షరాలలో నమోదు చేసినా కూడా ఆ ఓటు చెల్లుబాటు కాదని ఆయన వివరించారు. పోలింగ్ అధికారులు అందజేసే వైలెట్ కలర్ స్కెచ్ పెన్నును మాత్రమే అంకెలు వేయడానికి ఉపయోగించాలి. ఒకే అభ్యర్థికి ఎదురుగా 1 మరియు 2 లను కూడా నమోదు చేసేటట్లయితే అటువంటి ఓటు కూడా చెల్లుబాటు కాకుండా పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్ వో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గంగాధర్ గౌడ్,ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ పి సి సాయిబాబు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజాను గెలిపించండి : ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల - నవభూమి** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిట్టలవానిపాలెం మండలం చందోలు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ ఓటర్లతో కలిసి ఆలపాటి రాజాకి పట్టభద్రుల ఎన్నికలలో తమ మద్దతు తెలిపి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ,ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత, బిజెపి నాయకులు కరిముల్లా , పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్,చందోలు గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్ , తెలుగుదేశం పార్టీ నాయకులు నియాజీ,పిట్టలవానిపాలెం మహిళా అధ్యక్షురాలు గ్లోరియానెట్ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహాలకు హాజరైన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఫిబ్రవరి 19 నవభూమి** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గుంతకల్ మండలం వెంకటం పల్లి గ్రామం పెద్ద కదిరప్ప స్వామి పుణ్యక్షేత్రం లోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దర్శనం చేసుకొని, దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 50 ఉచిత సామూహిక వివాహం లకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. తరువాత నూతన వధూవరులకి సీతారాముల ( సిల్వర్ ) చిన్న బహుమతి ఎంపీ తన సొంత నిధులనుండి నూతన దంపతులకుఅందజేసినందుకు ఎంపీ కి తమ సంతోషాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, నాయకులు, అధికారులు, దేవస్థాన సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### దృష్టి లోపాలు రాకుండా

# పౌష్టికాహారం తీసుకోవాలి

**బాపట్ల : నవభూమి** పాఠశాల విద్యార్థులు దృష్టి లోపాలు రాకుండా చిన్నప్పటి నుండి పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని ఆయన సూచించారు. రక్తహీనతను తగ్గించడానికి ఐరన్ మాత్రలను విద్యార్థులు తీసుకోవాలని ఆయన చెప్పారు. పాఠశాల విద్యార్థులు చదువు కునేటప్పుడు సరైన వెలుతురు ఉన్నచోట కూర్చుని చదువుకోవాలని అన్నారు. ప్రతిరోజు నిద్రలేచిన వెంటనే విద్యార్థులు కళ్ళు శుభ్రం చేసుకోవాలని ఆయన అన్నారు. దానితో పాటు కంటికి సంబంధించిన ఎక్సైజ్ లను కూడా విద్యార్థు లు తప్పకుండా చేయాలని ఆయన చెప్పారు. పాఠశాల విద్యార్థులు మొబైల్స్ చూడడం టీవీలు చూడడం తగ్గించుకొని ఆటలాడుకోవాలని ఆయన చెప్పారు. పిల్లలు చదువు కునేటప్పుడు తలనొప్పికి గురివ్వడం సక్రంగా చూడలేక పోవడం వంటి లక్షణాలను తల్లిదండ్రు లు వెంటనే గుర్తించి వారికి అవసరమైన కంటి వైద్య పరీక్షలు చేయించాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం 3వేల మంది విద్యార్థుకు కంటి అద్దాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం 7 లక్షల50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులు ఈ కంటి అద్దాలను తీసుకొని చక్కగా చదువుకొని మంచి మార్కులను సాధించాలని ఆయన అన్నారు. ఈ




కలెక్టర్ వెంకటమురళి

సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు అమర్చి పుస్తకాన్ని చదివించి చూశారు. కంటి అద్దాలు తీసుకున్న తర్వాత విద్యార్థులకు చదువుకోవటం ఎట్లా ఉందని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దానికి విద్యార్థులు స్పందిస్తూ అద్దాలు పెట్టుకున్న తర్వాత చక్కగా చదువు కుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తహసిల్దార్ సలోమి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమం టిడిపితోనే సాధ్యం

- తబ్లిగ్ జమాత్ రాష్ట్ర స్థాయి ఇస్తిమాకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన
- విపిఆర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన ఇస్తిమా నిర్వాహకులు
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కొడవలూరు,ఫిబ్రవరి 19,(నవభూమి)::**ముస్లింల సంక్షేమం టిడిపితోనే సాధ్యం అని,ముస్లింల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు.కొడవలూరు మండలం,రేగడిచెలిక వద్ద ఈ నెల 22 నుంచి జరగనున్న తబ్లిగ్ జమాత్ రాష్ట స్థాయి ఇస్తిమా ఏర్పాట్లను రాష్ట వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసి ఆమె పర్యేక్షించారు.ఏర్పాట్ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట నలుమూలల నుంచి దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు పాల్గొనే ఇస్తిమా గ్రౌండ్ లో టెంట్లు,స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఇస్తిమా నిర్వహణకు సంబంధించి జేసీబీలతో గ్రౌండ్ క్లియరెన్స్,శానిటేషన్, స్నానపానాదులకు టాంకర్లతో నీటి సరఫరా,లక్షలాది భక్తులకు తాగునీటి బాటిల్స్ అందిస్తూ.. దైవకార్యానికి సహాయ సహకారాలందిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తబ్లిగ్ జమాత్ రాష్ట స్థాయి ఇస్తిమాను మతాలకతీతమైన శాంతిసభగా అభివర్ణించారు.ఇస్తిమా నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం రాకుండా చూడాలని ఎలక్ట్రిసిటి, ఆర్డబ్ల్యూఎస్,ఫైర్,శానిటేషన్,పోలీస్,తదితర శాఖల అధికారులను ఆదేశించారు.విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్తిమా గ్రౌండ్ లో ప్రత్యేకంగా ఓ స్టాల్ ఏర్పాటు చేసి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. భద్రతా చర్యలలో భాగంగా విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సిసి కెమెరాలు,వాకిటాకీలు అందచేస్తున్నట్టు ప్రకటించారు.ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటు పాడేది ఒక్క తెలుగుదేశం పార్టేయేనన్నారు. మసీదు ఇమాములకు నెలసరి జీతాలతో పాటు రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థనలను దృష్టిలో ఉంచుకొని,ప్రతి రోజూ ముస్లిం ఉద్యోగులు గంట ముందే ఇళ్లకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఇస్తిమా నిర్వాహకులకు స్థానిక టిడిపి నాయకులు సహకరించాలని సూచించారు. ప్రయివేట్ ఆసుపత్రులు ముందుకొచ్చి ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ, ఎలక్ట్రిసిటి,ఆర్డబ్ల్యూఎస్,ఫైర్,శానిటేషన్, పోలీస్ తదితర శాఖలకు చెందిన అధికారులతో పాటు మైనారిటి నాయకులు జాకీర్ షరీఫ్, ఇంతియాజ్,మదీనా ఇంతియాజ్,సాబీర్,జమీర్, జహంగీర్,స్థానిక టిడిపి నాయకులు సతీష్, కోడూరు కమలాకర్ రెడ్డి,అడపాల శ్రీధర్ రెడ్డి బోయపాటి సుధాకర్,కంచర్ల కిషోర్,తువ్వర ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమైన విద్యార్థికి కలెక్టర్ ఆర్థికసాయం



**బాపట్ల – నవభూమి** అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు కాలిపోయిన విద్యార్థిని వేమినేని వెంకటవసంతకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తక్షణమే రూ.10వేల ఆర్థిక ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మంగళవారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో అద్దాలు తీసుకోవడానికి వచ్చిన వెంకట వసంతను జిల్లా కలెక్టర్ అమ్మా ఈరోజు స్కూలుకు యూనిఫామ్ వేసుకుని రాలేదు ఎందుకని అడిగారు వెంటనే విద్యార్థి బాపట్లలో అగ్నిప్రమాదంలో తమ ఇల్లు కాలిపోయిందని వేసుకోవడానికి యూనిఫామ్ లేదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మనసు చలించిపోయి విద్యార్థిని వెంకట వసంతకు వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర వార్షిక మహోత్సవాలు

### మార్చి ఒకటో తేదీ నుండి 13వ తేదీ వరకు

### పెద్దింట్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు








**దెందులూరు ఫిబ్రవరి 19** రాష్ట్రంలోనే అత్యంత ప్రజాదారణ కలిగిన కొల్లేటికోటగా పేరుపొందిన చల్లని తల్లిగా పేరుపొందిన ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోటలో పెద్దింట్లమ్మ వారి జాతర మహోత్సవాలు స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సరం పాల్గొన శుద్ధ పాఢ్యమి ది.01-3-2025 అనగా శనివారం నుండి పాల్గొన శుద్ధ పౌర్ణమి ది.13-3-2025 తేదీ అనగా గురువారం వరకు కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేచి ఉన్న శ్రీ పెద్దింట్లమ్మ వారి జాతర తీర్థం వార్షిక మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయుచున్నామని శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఆలయ నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ అన్నారు. ప్రజలందరూ భక్తులు విచ్చేసి శ్రీ అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదములు సేకరించి శ్రీ అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నాం. అన్నారు



## శ్రీ మేధా దక్షిణామూర్తి ఉత్సవాల వాల్ పోస్టర్లు ప్రారంభించిన

# దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్

- 26వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి ఉత్సవాలు
- ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలు
- చిన్న కాశీగా పేరుపొందిన చల్ల చింతలపూడి శివాలయం వద్ద శివరాత్రి ఉత్సవాలు






**దెందులూరు ఫిబ్రవరి 19 నవభూమి** ఏలూరు జిల్లాలోనే చిన్న కాశీగా పేరుపొందిన అత్యంత పురాతనమైన శివాలయముగా దెందులూరు మండలంలోని ప్రసిద్ధిగాంచిన అత్యంత పురాతనమైన దక్షిణ చిన్న కాశీగా పేరుపొందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని వెలసిన శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల మార్చి 2వ తేదీ వరకు అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం దుగ్గిరాల శాసనసభ్యులు వారి కార్యాలయంలో చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాల వాల్పోస్టర్లను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చల్ల చింతలపూడి గ్రామ టిడిపి అధ్యక్షుడు వేమన రాము గౌడ్. మండల పార్టీ కార్యదర్శి మాజీ వైస్ ఎంపీపీ నాగనబోయిన సత్యనారాయణ. టిడిపి సీనియర్ నాయకులు మోదుగమూడి పెద్ద రాంబాబు. యర్రం శెట్టి నాగరాజు. పార్టీ నాయకులు తూంపాటి ఆంజనేయులు. కమిటీ సభ్యులతో కలిసి చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాల వాల్పోస్టర్లను గౌరవ శాసనసభ్యులు ప్రభాకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవాల అభివృద్ధి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈనెల 26వ తేదీన తెల్లవారుజామున పంచామృతాలతో శివునికి అభిషేకం చేసి ఏకాదశి సందర్భంగా రుద్రాభిషేకాలు రుద్ర హోమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభిస్తామని ఆరోజు ఆదివారం విజయ భారతి నాట్యమండలి వారిచే అల్లూరి సీతారామరాజు నాటక ప్రదర్శన ఉంటుందన్నారు .అనంతరం 27వ తేదీన స్వర్ణ సుధా ఆర్కెస్ట్రా భీమవరం వారిచే సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 28వ తేదీన సూర్య ఆర్గనైజర్ ఆధ్వర్యంలో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు . మార్చి 1 వ తేదీన తణుకు సూర్య బాయ్స్ వారిచే డాన్స్ ఈవెంట్ నిర్వహిస్తున్నామని మార్చి 2వ తేదీన ఏలూరు వారిచే సుప్రీమ్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తూ అదే రోజు స్వామి వారి ఆలయ సమీపంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలకు అందరి సహాయ సహకారాలు అవసరమని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వాల్ పోస్టులు విడుదల కార్యక్రమంలో బాలిన నాగు. మోదుగుమూడి మేస్త్రి రాంబాబు. బొప్పన శివాసు. మోదుగమూడి శ్రీనివాసరావు. వేమన సత్యనారాయణ. వేమన శేఖర్. బిజెపి నాయకులు వేమన గణపతి. వేమన గణపతి (గుమస్తా) తో పాటు పలువురు చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు ఉన్నారు

## జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు

# రెండో రోజు శిక్షణ

- అంగన్వాడి టీచర్లకు బోధన పద్ధతులపై 2వ రోజు శిక్షణ తరగతులు
- పాల్గొన్న పెదపాడు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఏసిడిపిఓ సునీల్ రాజశేఖర్

**దెందులూరు ఫిబ్రవరి 19** అంగన్వాడీ కేంద్రాల్లో కి వచ్చే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు చిన్నారి పిల్లలను ఆకర్షించే విధంగా హాజరు శాతాన్ని అంగన్వాడి కేంద్రాల్లో పెంచే విధంగా అంగన్వాడి టీచర్లు తప్పకుండా కృషి చేయాలని దెందులూరు మండల విద్యాశాఖ అధికారులు ప్రసాద్. అన్నమ్మ అన్నారు. బుధవారం దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జ్ఞాన జ్యోతి కార్యక్రమం రెండవ రోజు పెదపాడు ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఏ సి డి పి ఓ సునీల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దెందులూరు శ్రీ గారపాటి అమరావతి దేవి ఉన్నత పాఠశాలలోని శిక్షణా తరగతుల కార్యక్రమాల్లో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు అంగనవాడి సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ. సోమవరపుపాడు సెక్టార్ సూపర్వైజర్ పద్మభూషణం. కొవ్వలి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవిలు శిక్షణ కార్యక్రమంలో సిఆర్పిలు పీఆర్పీల ద్వారా అంగన్వాడీ టీచర్లకు కేంద్రాలను ఏ విధంగా నిర్వహించాలి అంగన్వాడీ కొచ్చే చిన్నారులు పిల్లలను ఏ విధంగా ఆకర్షించే విధంగా బోధన చేయాలనే దానిపై శిక్షణ తరగతులు నిర్వహించి సూచనలు సలహాలు అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ల యూనియన్ నాయకులు రంగమ్మ. నాగలక్ష్మి. సుజాత. లక్ష్మి తోపాటు పలువు టీచర్లు పాల్గొన్నారు



## వైసీపీ పెట్టే అపోహలను కొల్లేరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

### టిడిపి కూటమి ప్రభుత్వం కొల్లేరు ప్రజలకు మంచి చేస్తుంది

### దెందులూరు శాసనసభ్యులు చింతమనేని సహకారంతో కొల్లేరు అభివృద్ధి సాధ్యం

### కొల్లేరు ప్రజా సంక్షేమ సేవా సమితి చైర్మన్ ముంగర ఉమాదేవి వెల్లడి



**దెందులూరు ఫిబ్రవరి 19** కొల్లేరు గ్రామ ప్రజలు చాలా విజ్ఞులు తెలివిగలవారని వారు కష్టపడటం తప్ప మోసం చేయడం తెలియని వారిని అవినీతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొల్లేరు ప్రజలను అనుమానాలకు తావించే విధంగా అబద్ధ ప్రచారాలు చేస్తూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కొల్లేరు ప్రజలు ఇబ్బంది పెడుతుందంటూ కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని అలాంటివి మానుకోవాలని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కొల్లేరు ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు పైడ చింతపాడు గ్రామ ముద్దుబిడ్డ. కొల్లేరు ప్రజాసంక్షేమ సమితి చైర్మన్ ముంగర ఉమాదేవి అన్నారు. ఆమె పైడి చింతపాడు లోని కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి కార్యాలయంలో ఉమాదేవి మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమంతో పాటు కొల్లేరు ప్రజల సంక్షేమానికి తప్పకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. దెందులూరు నియోజకవర్గం లో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ల సహకారంతో కొల్లేరు గ్రామాల అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ముంగర ఉమాదేవి అన్నారు

## రైతులకు ఉచిత ఎరువులు, పశువుల దాణా పంపిణీ

**మాడుగుల ఫిబ్రవరి 19 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో మోద మాంబా ఫౌండేషన్ ఆధ్వర్యం లో గ్రామానికి చెందిన అప్పాన భాస్కర రావు కుమారుడు శివ ఆర్థిక సహాయం తో , గ్రామం లోని చిన్న , సన్నకారు రైతులకు ఉచితంగా ఎరువులు , పాడి రైతులకు ఉచితంగా పశువుల దాణా మంగళవారం అందించారు. సుమారు 30 మంది కి పైగా రైతులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు భాస్కర రావు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు భాస్కర రావు కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అప్పాన లవకుమార్ , అప్పాన శ్రీను , కొట్టే రవి , గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.





### క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించడంలో

# అధికారులు తీవ్ర విఫలం

- అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి
- ఎన్టీఆర్ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించండి
- ప్రభుత్వ 20 సూత్రాల కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి



**అనంతపురం ఫిబ్రవరి 19 నవభూమి** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించడం లేదని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చేతన్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వ 20 సూత్రాల కమిటీ రాష్ట్ర చైర్మన్ లంక దినకర్ అధ్యక్షతన జిల్లా అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, వీటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సక్రమంగా అందే విధంగా స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తచెరువు మండల కేంద్రము లో ఎన్టీఆర్ కాలనీలో నివాసమున్న పేదలకు సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోయారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వీటికి శాశ్వత నివారణ కోసం అండర్ డ్రైనేజీ నిర్మాణమే పరిష్కార మార్గమని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగునీటి శాశ్వత పరిష్కారానికి గత టిడిపి హయంలో 138 కోట్లతో మంజూరైన సమగ్ర త్రాగునీటి పథకాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగ నిర్వహించే అవకాశం ఉందని దేశ విదేశాల నుంచి పది లక్షల మంది భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని ఎమ్మెల్యే గుర్తు చేశారు అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు ఇప్పటినుంచే ఆయా శాఖల జిల్లా అధికారులు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోరారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రాంతాన్ని అత్యంత సుందరీ కరణ నగరంగా తీర్చిదిద్దే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చేలా జిల్లా అధికారులు తగిన నివేదికలు ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. టూరిజం సర్యూట్ లో భాగంగా ప్రసాద్ స్కీం కింద 6 కోట్లతో చత్రపతి నది సుందరీకరణ తోపాటు విద్యుత్ దీపా కలంకరణ చేపట్టే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే గుర్తు చేశారు . ఈ నిధులను సకాలంలో మంజూరు చేసి బాబా శతజయంతోత్సవాలను అత్యంత వైభవంగా ప్రభుత్వం నిర్వహించేలా చూడాలని కోరారు. చిత్రావతి నదీ పరివాహక ప్రాంతాల్లో చుట్టుపక్కల గట్లను పటిష్టం చేస్తూ నది ఇరువైపులా స్నానపు గాట్లను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించిన అంశాలు ఎంతో ముఖ్యమైనవని వాటి పరిష్కారాం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పళ్ళు జరిగాయల చూస్తామనీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు.

### బుచ్చి పట్టణ రోడ్డు మార్జిన్

# వ్యాపారస్థులకు న్యాయం చేస్తా

- చెన్నూరు రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో సహకరించండి
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డిపాలెం,ఫిబ్రవరి 19,(నవభూమి):** బుచ్చిరెడ్డి పాళెం పట్టణం చెన్నూరు రోడ్డులోని ఆటో స్టాండ్ ను గిరిజహాలు వద్దకు తరలించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలియజేశారు. బుచ్చి పట్టణంలోని వైఎస్సార్ విగ్రహ కూడలిలోను అటు చెన్నూరు రోడ్డు వైపున రోడ్ మార్జిన్ వ్యాపారస్థులతో ఆమె మాట్లాడారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. అనంతరం బుచ్చి పట్టణ టిడిపి కార్యాలయం లోటస్ గ్రాండ్ లో చెన్నూరు రోడ్డులో తోపుడు బండ్ల పై పళ్ళు, కూరగాయలు అమ్ముకునే వ్యాపారాస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు మార్జిన్ వెండర్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ విస్తరణలో భాగంగా షాపులు కోల్పోయిన వారికి ఈ నెల 25లోపు తాత్కాలిక రేకుల షెడ్లు ఏర్పాటు చేయాలని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజను ఆదేశించారు. బుచ్చి పట్టణంలో బాలికల పాఠశాలల వద్ద ఉదయం 8 నుంచి తొమ్మిది గంటల వరకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు మహిళా కానిస్టేబుల్స్ తో స్పెషల్ బీట్ ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. చెన్నూరు రోడ్డులో ఆటోలను నియంత్రించాలని పోలీసులను ఆదేశించారు. బుచ్చి పట్టణంలోని రోడ్ మార్జిన్ వ్యాపారస్థులకు ఆర్టిసి తరలిస్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్న అధికారుల సూచనల మేరకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆర్టిసి బస్టాండ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతి ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లతో పాటు టిడిపి అర్బన్ మరియు రూరల్ మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య,బత్తుల హరికృష్ణ,కోడూరు కమలాకర్ రెడ్డి,మోర్ల మురళి, వింజం రామానాయుడు,పర్వీన్,%ఖు%తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు అక్షరాస్యత కలిగి ఉండాలి

### చింతూరు ఎస్సై రమేష్








**చింతూరు నవభూమి న్యూస్ :** చదువుకున్న మహిళలు ఏ ఇంట్లో ఉంటే ఆ ఇంటి తో పాటు గ్రామం, బాగుపడుతుందని చింతూరు యస్ ఐ రమేష్ పేర్కొన్నారు. చింతూరులోని శాపిడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన అన్ని రంగాల్లో మహిళలు లీడర్ షిప్ సాధించడం అనే అంశం పై యస్ ఐ మాట్లాడారు. చదువుతో అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు గురించి, బాల్య వివాహాలు , మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సోదాహరణంగా వివరించారు. అలాగే మహిళలు మావోయిస్ట్ భావజాలం పై మొగ్గు చూపగూడదని, వారికి సహకరించకూడదని, వారికి సహకరిస్తే నేరస్తులు అవుతారని అన్నారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. స్త్రీల వ్యాధులు వాటి నివారణ గూర్చి ప్రభుత్వ వైద్యశాల గైనకాలజిస్ట్ వెంకటరమణ మాట్లాడారు. పొదుపు పథకాలు, డిపాజిట్లు గూర్చి ఎస్బిఐ ఎర్రంపేట మేనేజర్ ప్రసన్న కుమార్ మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాపిడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సతీమణి

**కౌతాళం, ఫిబ్రవరి19(నవభూమి):** మండలంలోని నదిచాగి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు బగ్గర గౌడ్ కుమార్తె నందిత, వినయ్ కుమార్ రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సతిమణి, కాచాపురం సర్పంచ్ శ్రీమతి వై.జయమ్మ హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ రిసెప్షన్ కు హాజరుకావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నూతన వధూవరులు కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.



### స్వస్థ గ్రూప్స్ సాయిరాం హాస్పిటల్‌ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ

- త్వరలోనే ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం
- ప్రైవేట్, ప్రభుత్వ వైద్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- ఇలాంటి వైద్యశాలలు ఎన్నివచ్చిన అన్ని సదుపాయాలు కల్పిస్తాం
- డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కృషి పట్ల సంతోషం






**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి 19 (నవభూమి):** స్వస్థ గ్రూప్స్ సాయిరాం నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. పట్టణంలో వీవర్స్ కాలనీ అధునాతనమైన సదుపాయాలతో స్వస్థ గ్రూప్స్ సాయిరాం నర్సింగ్ హోమ్ హాస్పిటల్ కల్పించారు.ప్రత్యేక పూజలు చేసి, ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పటల్లో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్ వైద్యులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలన్నారు. సేవాభావంతో ముందుకెళ్లాలన్నారు. ఇలాంటి వైద్యశాలలు ఎన్ని వచ్చినా తాము ఎల్లప్పుడూ సహకరించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రజలకు మంచి వైద్యం అందించి హాస్పిటల్కు మంచి పేరు తీసుకురావాలన్నారు. గుండెపోటు నివారణకు ఇంజక్షన్లు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. దీని ద్వారా గుండెపోటు నివారణకు తక్షణమే ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు కాపాడుతామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టింది ప్రజలంతా తెలుసుకొని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ బిల్లులు అన్నిటిని విడుదల చేయడం జరిగిందన్నారు. స్వస్థ గ్రూప్ స్టార్ కేర్ యాజమాన్యం ఎమ్మిగనూరులో అదునాతమైన పరికరాలతో హాస్పటల్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ను కూడా ఏర్పాటు చేస్తామనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తల్లం శబరి గిరీష్, సామాజిక, పారిశ్రామిక వేత్త శేఖర్ అన్న , డిఎస్పి ఉపేంద్ర బాబు, సిఐలు శ్రీనివాసులు, మధుసూదన్, గోనెగండ్ల సిఐ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, గ్రూప్ సభ్యులు జహీర్, నరసింహ గౌడ్, కే. ఎస్ శివన్న, కౌన్సిలర్లు, నాయకులు, గుడికల్ నరసన్న గౌడ్, దోమ భీమేష్, గట్టు అల్తాఫ్,తురేకల్ బీమేష్, కార్యకర్తలు, వివిధ హాస్పిటల్స్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### క్షేత్రస్థాయిలో రెవెన్యూ సదస్సుల

# అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఆత్మకూరు మండలం మదిగుబ్బలో రెవెన్యూ సదస్సుల గ్రామసభ అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- అర్జీదారుని రస్తా విషయమై సమగ్రంగా జిల్లా కలెక్టర్ పరిశీలన
- ప్లాన్ మార్క్ ప్రకారం రస్తా చూపించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, ఫిబ్రవరి 19 నవభూమి** క్షేత్రస్థాయిలో రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన (పీజీఆర్ఎస్) అర్జీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. బుధవారం ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామ పరిధిలో రెవెన్యూ సదస్సుల సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో వచ్చిన అర్జీని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అర్జీదారుడి రస్తా విషయమై సమగ్రంగా పరిశీలన చేశారు.ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామానికి చెందిన జింకల నరసింహులు %ం/శీ% జింకల నరసింహుడు అనే వ్యక్తి 19.12.2024న గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల గ్రామసభలో సర్వేనెంబర్ 120/1 లో ఉన్న 6.50 ఎకరాల తమ భూమికి రస్తా చూపించాలని, భూమిలో సాగు చేసుకునేందుకు ఇతరులు అడ్డుపడుతున్నారని అర్జీని అందించారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సంబంధిత పొలంలో పర్యటన చేసి అర్జీదారుల రస్తావివాదంపై సమగ్రంగా వివరాలు ఆరా తీశారు. అర్జీదారులు, ప్రతివాదులతో మాట్లాడుతూ అన్ని వివరాలను పూర్తిస్థాయిలో ఇరువురితో అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా గ్రామ మ్యాప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో సదరు అర్జీదారులకు రస్తా వివాదం ఉండడం జరిగిందని, ఇద్దరు వ్యక్తుల మధ్య విస్తీర్ణంలో తేడాలు ఉన్నాయని, అన్ని పరిశీలించి ప్లాన్ మార్క్ ప్రకారం రస్తా చూపించాలని అనంతపురం ఆర్డీఓ, మండల తహసిల్దార్ ని ఆదేశించారు. మిగిలిన భూమికి సంబంధించి చట్ట ప్రకారం ఎవరికి అయితే హక్కులు ఉంటాయో వారికి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ఎవరు ఎలాంటి గొడవలు చేయకూడదని, ప్రభుత్వ అధికారులు చట్ట ప్రకారం పని చేస్తారన్నారు. భూమి సర్వే సందేహాలకు సంబంధించి ఎఫ్ లైన్ పిటిషన్ ను సంబంధిత వ్యక్తులతో సచివాలయంలో దరఖాస్తు చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, తహసీల్దార్ లక్ష్మి నాయక్, ఎంపిడిఓ లక్ష్మినారాయణ, మండల సర్వేయర్ మధుర, విలేజ్ సర్వేయర్ ప్రియ, వీఆర్వో వీరాంజనేయులు, వీఆర్ఏలు సర్దాని, శ్రీకాంత్, అర్జీదారులు, పాల్గొన్నారు.

## మండల సమావేశం బహిష్కరించిన వైసీపీ ప్రజా ప్రతినిధులు

### అధికారుల పనితీరుపై నిరసన

### ప్రజా ప్రతినిధుల తీర్మానాలకు విలువలేదని ఆవేదన

### నిధులు ఉన్న ప్రజల సమస్యలు తీర్చలేక పోతున్నాం

**ఆత్మకూరు ఫిబ్రవరి 18 నవభూమి** ప్రజా ప్రతినిధులుగా తమ విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చాలని పనులు చేసేందుకు తీర్మానాలు చేస్తే అధికారులు తీర్మానాలను తొక్కిపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి అడ్డంకి కలిగిస్తున్నారని ఏఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు బోయిళ్ళ పద్మజా రెడ్డి ఎంపీటీసీలు ఆరోపించారు. ఆమె రకు ఆ మేరకు వారు మంగళవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశాన్ని అధికారుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బహిష్కరించారు. అనంతరం వారు కార్యాలయం ముందు ప్రభుత్వానికి అధికారులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తాము పార్టీలకతీతంగా పనులు చేశామని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇలాకాలో ఉన్న ఏఎస్ పేట మండలం సర్వసభ్య సమావేశం మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. సమావేశానికి వచ్చిన ఎంపీపీ, ఎంపీటీసీలు తాము చేసిన వివిధ పనులకు సంబంధించిన తీర్మానాలను ఎంపీడీవో ముందుకు సాగకుండా నిలుపుదల చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు విలువ లేనప్పుడు ఇలాంటి సమావేశాల వల్ల ప్రజలకు ఏమి మంచి జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. అందుకు నిరసనగా తాము సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాప్రతినిధుల తీర్మానాలకు విలువ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీవో ప్రసన్న కుమారిని వివరణ కోరగా తీర్మానాలు చేసిన విషయ%శీ% వాస్తవమేనన్నారు. రెండు రోజుల్లో ప్రజా ప్రతినిధులు చేసిన తీర్మానాలను కార్యరూపంలోకి తీసుకువస్తామన్నారు.

## మానవత్వం చాటుకున్న గ్రామస్తులు.. యాచకుని మృతదేహానికి అంత్యక్రియలు

**మణికేశ్వరం, ఫిబ్రవరి 19 (నవభూమి)** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామం పునరావాస కాలనీలోని గుర్తుతెలియని వృద్ధుడు గత కొన్ని రోజులుగా యాచిస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం 11గంటల సమయంలో విగతజీవిగా పడి ఉండటాన్ని గ్రామస్తులు గమనించారు. ఈ విషయాన్ని గ్రామస్తుడు షేక్ కరిముల్లా పోలీసులు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం ఖననానికి కావాల్సిన ఏర్పాట్ల(మట్టిఖర్చులు)ను అద్దంకి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా చూసుకున్నారు. అలాగే గ్రామస్తుల సహకారంతో ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో ఖనన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ బాడావలి, సఫీర్ కరివుుల్లా, అజ్మతుల్లా, ఫర్జుల్లా, చాంద్ బాషా, మస్తావలి, నాగయ్య, ఏఎస్ఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





### మీసాలవాండ్ల పల్లి రవీంద్రారెడ్డి అంత్యక్రియలకు

## హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం ఫిబ్రవరి 19 నవభూమి** నల్లమడ మండలం మీసాల వాండ్లపల్లి చెందిన రవీంద్రారెడ్డి మృతి చెందడంతో అయన అంత్యక్రియలకు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. రవీంద్రారెడ్డి మృతి చెందారనే సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన ఆ గ్రామానికి విచ్చేసి మృతుడు కుటుంబాన్ని పరామర్శించారు .మృతుడు భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇంటి పెద్ద దిక్కుగా ఉన్న రవీంద్రారెడ్డి మృతి తో తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారిని ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు మండల కన్వీనర్ మైలే శంకర్ , సుధాకర రెడ్డి ,గడ్డం రమణారెడ్డి ,కేశవరెడ్డి వంకర కుంట సూర్యనారాయణ రెడ్డి ప్రసాద్ రెడ్డి ,మధు ,మహేష్ , దొన్ని కోట రమణ , రెడ్డిపల్లి శ్రీరాములు, రమణారెడ్డి నారాయణస్వామి, రెడ్డిపల్లి నాయుడు తదితరులు ఉన్నారు.కమ్మవారిపల్లి లో పెళ్లి కుమారుడు చక్రధర్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నల్లమడ మండలం కమ్మవారి పల్లికి చెందిన చల్లా జయరాం నాయుడు పుష్పావతి కుమారుడు చక్రధర్ వివాహా కార్యక్రమం గురువారం జరగనుండడంతో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే వారి నివాసానికి విచ్చేసి వరుడు చక్రధర్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆశీర్వదించారు . వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. అక్కడున్న గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



### లింగసముద్రం మండలం పెద్ద పవనిలో గల ఒకే ఒక్క..

## ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలను కాపాడండి

**లింగసముద్రం, ఫిబ్రవరి 19 (నవభూమి)** నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం పెద్ద పావని గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలను %ధ్గీూమీ% లో పెద్ద పవనిలో 6,7,8 తరగతుల విలీనం విషయంపై %ూవీజ% సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో %వీూఖూ% ఉర్దూ పాఠశాల 1947 వ సంవత్సరంలో స్థాపించబడింది .ఈ పాఠశాల స్థాపన కొరకు ఆనాటి పూర్వ గ్రామ పెద్దలు ఎంతో కష్టపడి స్థాపింప చేసినారు . గత కొన్ని సంవత్సరముల నుండి ఈ పాఠశాలలో గతంలో నుండి ప్రస్తుతం వరకు ఎంతో మంది ఉపాధ్యాయులు కష్టపడి అభివృద్ధి చేసినారు .ఇలా అభివృద్ధి చెందుతున్న పాఠశాలను 117 సవరణ ఉత్తర్వుల ప్రకారం పాఠశాలను ప్రస్తుతం ఉన్న విధంగానే %ూవీజ% ,గ్రామ పెద్దల ,సూచనల ప్రకారం పాఠశాలను కొనసాగించవలసిన అవసరం ఉన్నదని నిబంధనలలో ఉన్నది ప్రభుత్వం కూడా %ూవీజ% సభ్యుల తీర్మానం ప్రకారం గానే పాఠశాలను కొనసాగించాలని తెలియజేయడం జరిగినది. ప్రస్తుతం లింగసముద్రం మండలంలో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు %ూవీజ% మరియు గ్రామ పెద్దల విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా సవరణ ఉత్తర్వులకు విరుద్ధంగా ఆ మైనర్ మీడియా ఉర్దూ పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగించకుండా ఈ పాఠశాలలోని 6,7,8 తరగతులన %ధ్గీూమీ% ని లోకి విలీనం చేయటం జరిగినది. లింగసముద్రం మండలంలోని పెద్ద పవని గ్రామంలో 400 ముస్లిం మైనార్టీ కుటుంబాలు నివసిస్తున్నారు. మండలంలోని ఒకే ఒక్క ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల పెద్ద పవని నందు మాత్రమే కలదు ఈ పాఠశాలలోని 6,7,8 తరగతులను విలీనం చేయడం వలన విద్యార్థులు మాతృభాష బోధనకు ఆటంకం ఏర్పడి ముస్లిం బాలికలు డ్రాప్ అవుట్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నది. పై విషయంలో అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించి ప్రస్తుతం ఉన్న విధంగానే ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించవలసిన అవసరం ఉన్నదని పెద్ద పవని గ్రామ %ూవీజ% సభ్యులు మరియు గ్రామ పెద్దలు నిరసన కార్యక్రమంలో తెలియజేయడం జరిగినది. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద పావని గ్రామ మాజీ సర్పంచ్ సయ్యద్ నాయబ్ రసూల్ గారు %ూవీజ% చైర్మన్ శ్రీ ఉబేదుల్లా, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## దెందులూరులో చత్రపతి శివాజీ జయంతి

**దెందులూరు ఫిబ్రవరి 19** దెందులూరు లిబి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లి లో లిచత్రపతి శివాజీలి గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకురాలు మాట్లాడుతూ చత్రపతి శివాజీ గారు 1630 ఫిబ్రవరి 19వ తారీఖున లిపూణే జిల్లాలోలి జన్మించారు. శివాజీ తండ్రిగారు లిషాహాజిలి తల్లి జీజియబాయిలి శివాజీ చిన్నతనం నుండి అనేక కళల్లో నిష్ణాతుడు. ధైర్యవంతుడు, మరియు గొరిల్లా యుద్ధ వీరుడు, 1674 జూన్ 6న జరిగిన యుద్ధంలో శివాజీ మొగలలను ఓడించాడు. శివాజీ లిమరాఠీలి సామ్రాజ్యాన్ని స్థాపించారు. లిశివాజీ మహారాజ్ పట్టాభిషేకంలి 1674లో లిరాయగడలి లో జరిగింది. అదే రోజు లిచత్రపతి శివాజీ అనే బిరుదునులి ప్రధానం చేశారు. దేశభక్తి, సమర్థత కలిగిన శివాజీ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు అని వివరించడం జరిగింది. విద్యార్థులు శివాజీ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. శివాజీ గారి చిత్రపటాలను విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గుంటూరులో వలస కూలీ మృతి

### కౌతాళం మండలం సులేకేరిలో అలుముకున్న విషాధ ఛాయలు



**కౌతాళం, ఫిబ్రవరి19(నవభూమి):** బతుకుదెరువు కోసం వలస వెళ్లిన కర్నూలు జిల్లా కౌతాళం మండలం సులేకేరికి చెందిన వ్యక్తి గుంటూరులో మృతిచెందాడు. అందిన వివరాల మేరకు.. కౌతాళం మండలం సులకేరి గ్రామానికి చెందిన నాగేశ్ (28) జనవరిలో ఉపాధి కోసం వలస వెళ్లారు. ఇవాళ ఉదయం పనికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుంచి కింద పడ్డారు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. సులేకేరిలో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**కౌతాళం, ఫిబ్రవరి19(నవభూమిన్యూస్):** మండల కేంద్రమైన కౌతాళంలో 395 వ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హిందుత్వం కోసం ఆయన పోరాడిన ఆయన చేసిన ప్రాణ త్యాగం గురించి ఆయన గమ్యం గమనం హిందుత్వమని నినాదించి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన యోధుడని చెప్పారు. సాయంత్రం చత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్ర నిర్వహించారు. ఆయన చిత్రపటాన్ని ఊరేగిస్తూ పాటలు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , రైతు సంఘం కార్యదర్శి వెంకటపతి రాజు, సీఐ . అశోక్ కుమార్ , వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద చారి ,వైఎస్ఆర్సిపి సుబ్బరాజు , విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షులు మారుతి మోహన్, ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య , పరమేష్, నాగరాజా, శ్రీనివాస, డాక్టర్ రాజనందు ,నరేష్, వాల్మీకి అంజి,శివశంకర్, శ్రీరామ్, శెట్టి మంజునాథ్ , పరశురాం, విశ్వహిందూ పరిషత్, హిందూ బంధువులందరూ తదితరులు పాల్గొన్నారు.





### కాకుపల్లిలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి భారీ గజమాలతో

# స్వాగతం పలికిన టిడిపి నాయకులు

- కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి అడుగడుగున స్వాగతం పలికిన టిడిపి నాయకులు
- 37వ రోజు కాకుపల్లి గ్రామంలో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం
- అడుగడుగునా ఘన స్వాగతం టిడిపి నాయకులందరికీ ధన్యవాదాలు
- తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు,ఫిబ్రవరి 19,(నవభూమి)::**నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి 37వ రోజు కాకుపల్లి గ్రామంలో జరిగింది.గడపగడపకు కార్యక్రమానికి విచ్చేసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి కుడుముల నాగేశ్వరరావు గౌడ్,వంశీకృష్ణ గౌడ్,కుంచనపల్లి శివకుమార్,ఉప్పల ఈశ్వరయ్య గౌడ్,కోసూరు కేశవులు గౌడ్,శమంత్ రెడ్డి,స్థానిక నాయకులు భారీ గజమాలలతో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కాకుపల్లి గ్రామంలో ప్రతిగడపకు వెళ్లి.. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ.. ముందుకు సాగారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో తన సోదరుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి 35వేల భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ నియోజకవర్గం ప్రజలందరికీ రుణపడి ఉంటామన్నారు.రూరల్ ప్రజలకు ఏ సమస్య వచ్చినా రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని.. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.








## మురుగు నీటి పారుదల శాఖ జేఈ భార్గవిపై పిర్యాదు

**బాపట్ల - నవభూమి:** మురుగు నీటి పారుదల శాఖ అధికారి జెఈపై బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ గుదే రాజారావు జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్కి ఫిర్యాదు చేశారు. గత ఐదు రోజుల నుంచి మురుగు నీరు పారుదల కార్యాలయం ఎదురుగా ఉన్న కాల్వకట్టపై తుమ్మ చెట్లు, జామాయిల్, సుబాబుల్, సర్వి చెట్లు, చెట్లను నరికి సుమారుగా 20 ట్రాక్టర్లతో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తీసుకెళుతున్న కూడా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి పబ్లిక్ ప్రాపర్టీని ప్రభుత్వ ప్రాపర్టీని ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా లాలూచీ పడి అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న ఇరిగేషన్ జెఈపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ తరుపున కోరారు.



## పట్టభద్రుల సమస్యలు ఆలపాటి విజయంతోనే సాధ్యం

### జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ

**బాపట్ల - నవభూమి :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరుగుతున్న సందర్భంగా కర్లపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ గణపవరం పంచాయితి లోని పట్టభద్రుల వద్దకు వెళ్లి కూటమి నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు కూటమి బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ని మొదటి ప్రాధాన్యత ఓటును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు నిజాంపట్నం యానాది, పేర్లి కాంతారావు,కత్తి రాజేష్, కత్తి సుబ్బారావు,వెలిచెర్ల శ్యాంబాబు, వెలిచెర్ల డానియల్,గాలి జయకర్, పేటేటి అశోక్,రేగులగడ్డ సురేంద్ర,కత్తి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.



## పక్కా గృహాల నిర్మాణాలలో లక్ష్యాలు చేరుకోవాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జ్కెన్



**బాపట్ల – నవభూమి :** పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జ్కెన్ తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో బుధవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండిరగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. మొదటి త్రైమాసంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు. ప్రస్తుతం 290 మాత్రమే పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. మిగినవన్ని మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఇంటికి ఉండాలన్నారు. నిర్మాణమైన గృహాలలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే అలాంటి వారికీ త్వరగా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. ఆర్ధికంగా వెనుకబడిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇళ్ళు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలు జరిగిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. లబ్ధిదారులను చ్కెతన్యపరిచడం, గృహాలు నిర్మించుకునేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ



**కాశి నాయన ఫిబ్రవరి 19 ( నవభూమి)** మండల కేంద్రమైన నరసాపురంలో బుదవారం ఎం పి డి వో మైధిలి ఆధ్వర్యంలో బీసీ , ఓ సి , ఈ బీసీ , ఈ డబ్ల్యూఎస్ కులాలకు సంబందించి రుణాలు మంజూరు చేయుటకు అర్హులైన అభ్యర్థులకు ఇంటర్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీ డి ఓ మైధిలి మాట్లాడుతూ మండలనికి బీసీ కార్పొరేషన్ కింద 19 యూనిట్లు , కాపు కార్పొరేషన్ కింద 5 యూనిట్లు , ఈ బీసీ కింద 2 యూనిట్లు , మంజూరు అయ్యానని . ఇటుకుల పాడు , పోరుమామిల్ల , నరసాపురం , బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## రైతులు పంట వివరాలను నమోదు చేయాలి.కలెక్టర్



**మాడుగుల ఫిబ్రవరి 19 నవభూమి :** నియోజక వర్గం లోని కె.కోటపాడు మండలం లోని మేడిచర్ల గ్రామం లో పలు ఉద్యాన పంటలను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట వివరాలను ఈ – పంట యాప్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ – పంట పరిశీలన లో భాగంగా సెల్ ఫోన్ వెలుతురు సహాయంతో గ్రామానికి చెందిన రైతు రొంగలి దేముడు కు చెందిన మినుమ పంటను పరిశీలించారు. పంట నమోదు వివరాలను ఈ – పంట యాప్ లో ఎలా నమోదు చేసుకోవాలో జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు , కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు రైతులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నగరం పరిశుభ్రంగా ఉండేలా

# చర్యలు తీసుకోండి

### అధికారులను ఆదేశించిన కమిషనర్ సూర్య తేజ







**నెల్లూరు,ఫిబ్రవరి 19,(నవభూమి)::** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య పనుల నిర్వహణను చిత్తశుద్ధితో నిర్వహించి, నగర వ్యాప్తంగా పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా కృషి చేయాలని పారిశుద్ధ్య విభాగం అధికారులు,సిబ్బందిని కమిషనర్ సూర్య తేజ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పారిశుద్ధ్య విభాగంతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని, వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని సూచించారు. షాపులు, హొటల్లలో వాడేసిన మురుగు నీరు రోడ్లపై పారకుండా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించాలన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి వారి స్థలాలను శుభ్రం చేసుకోవాలని తెలియజేయాలన్నారు. ఫ్లోర్ పాయింట్లను గుర్తించి అక్కడ వ్యర్థాలు వేయకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి నారాయణ ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా పారిశుద్ధ నిర్వహణలో నెల రోజులలోగా మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ సూచించారు. చేపల మార్కెట్లు,మాంసం మార్కెట్లు, జంతువధ శాలల వద్ద ఉన్నత స్థాయి ప్రమాణాలను పాటించేలా నిరంతరం సిబ్బంది పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుద్ధ్య విభాగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ 34కోట్ల రూపాయలతో ప్రతి సచివాలయానికి రెండు వాహనాల చొప్పున 350నూతన చెత్త సేకరణ వాహనాలను త్వరలో అందించనున్నామని తెలిపారు. వ్యర్థాల తరలింపునకు వీలుగా 20 కంపాక్టర్లు,12 పెద్ద కంపాక్టర్లు ప్రతిరోజు ఐదు ట్రిప్పులతో వ్యర్థాలను తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు మస్టర్ పాయింట్ల వద్ద చెత్త సేకరణ వాహనాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాత్రి పోగుపడిన వ్యర్థాలను ఉదయం 6గంటల కల్లా పూర్తిగా శుభ్రం చేసేలా ప్రణాళికలను రూపొందించుకొని వార్డు శానిటేషన్ సెక్రటరీలు పర్యవేక్షించాలని సూచించారు. కూరగాయల మార్కెట్లు,ఫ్రూట్ మార్కెట్ల వద్ద కుళ్ళిన,చెడిపోయిన వ్యర్థాలు ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నత మున్సిపాలిటీల ఎంపికలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకుల కోసం పారిశుధ్య సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు సమన్వయంతో నగరవ్యాప్తంగా ఓట్ ఫర్ వెబ్, ఓట్ ఫర్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ప్రచారం చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ నందన్,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. చైతన్య,వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్ శానిటేషన్ విభాగం అధికారులు,ఇన్స్పెక్టర్లు,వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

### ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసులో ప్రాణాలు ఒదిలిన సైనికుడు

# పరిశ వెంకటేష్‌కు జోహార్లు

◆ బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

**బాపట్ల – నవభూమి** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం గౌడపాలేనికి చెందిన పరీశా శ్రీనివాసరావు శివపార్వతి ల పెద్దకుమారుడు వెంకటేశ్ రాజస్థాన్ లో ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు చేస్తూ దురదృష్టవశాత్తు మరణించటం బాధాకరం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. పరిస శ్రీనివాసరావు శివపార్వతి లకు పుట్టిన ఇద్దరు కుమారులు వెంకటేష్ మరియు గోపీకృష్ణ లను దేశ రక్షణ కోసం సైన్యంలో చేర్పించటం గర్వకారణం అని, అయితే అనుకోకుండా ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు లో జరిగిన దుర్ఘటనలో వారి పెద్ద కుమారుడు వెంకటేశ్ ను కోల్పోవటం వారి కుటుంబానికి తీర్చలేని లోటు అని సొకతప్త హృదయంతో తెలిపారు. దుర్ఘటనలో మరణించిన అమర సైనికుని మరణం గురించి ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులతో ను మరియు అధికారులతో ను మాట్లాడుతున్నట్లు ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. రేపు అనగా 20 ఫిబ్రవరి 2025 వ తేదీన ఉదయానికి అమర సైనికుడు వెంకటేశ్ పార్దేవదేహం పిట్టల వానిపాలెం గౌడ పాలెం లోని వారి స్వగృహానికి రావచ్చు కనుక దేశ ప్రేమికులు అందరూ రేపు జరుగు అంతిమ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరణించిన జవాను వెంకటేష్ కు ఒక కుమార్తె ఉన్నట్లు సమాచారం. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు మరియు సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు లు పాల్గొన్నారు.

